క్లుప్తంగా

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే



ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

సాక్షి, భీమవరం: స్థానిక డాక్టర్ బీవీ రాజు ఫౌండేషన్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గురువారం రాత్రి 'ఫ్రెషర్స్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించామని కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ దశిక సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అలవరచుకొని, సీనియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

డీఎన్నార్ పీజీ పరీక్షా ఫలితాల విడుదల

సాక్షి, భీమవరం: డీఎన్నార్ కళాశాల పీజీ కోర్సెస్ 2, 4 సెమిస్టర్ ఫలితాలను శుక్రవారం కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు గోకరాజు వెంకట నరసింహరాజు, అసిస్టెంట్ సెక్రటరీ కె.శివరామరాజు విడుదల చేశారు. పరీక్షలకు 376 మంది హాజరు కాగా 308 మంది ఉత్తీర్ణత(82 శాతం) సాధించి తమ పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్‌జే సోమరాజు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డి.శ్రీనివాస రాజు, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కె.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

లేగ దూడలను సంరక్షించాలి



బహుమతి అందజేస్తున్న దృశ్యం

ఆకివీడు: లేగ దూడల సంరక్షణతోనే పశువులు వృద్ధి చెందుతాయని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య అన్నారు. ఆకివీడు మండలం కుప్పనపూడి గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థల అధ్వర్యంలో శుక్రవారం లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో 50కి పైగా లేగదూడల్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సీతారామయ్య మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టిందని వివరించారు. డీడీ డాక్టర్ జవహార్ హుస్సేన్ మాట్లాడుతూ లేగదూడల వృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఆడ దూడ పుట్టే విధంగా స్పెర్మ్ అందుబాటులో ఉందని చెప్పారు. డివిజన్‌కు 800 లేగ దూడలు పుట్టే విధంగా స్పెర్మ్ అందుబాటులో ఉంచామని చెప్పారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి జేసురత్నం పశువు ఈనిన తరువాత జున్ను పాలను దూడకే అధిక శాతం వదిలివేయాలని సూచించారు. జున్నుపాలులో పోషకాలు అధికంగా ఉండటం వల్ల దూడ ఆరోగ్యకరంగా ఉంటుందని చెప్పారు. సర్పంచ్ ముత్యాల అనురాధ, ఏడీఏ జనార్ధన్, మండల పశువైద్యాధికారి కెల్లా భార్గవి సత్య, ఆర్బీకే చైర్మన్ కృష్ణమాచార్యులు, నంద్యాల చల్లారావు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై నిర్లక్ష్యం తగదు



ఫిర్యాదు తీసుకుంటున్న సత్యనారాయణ

ఆకివీడు: విద్యుత్ వినియోగదారుల సమస్యలపై నిర్లక్ష్యం తగదని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం చైర్‌పర్సన్ బి.సత్యనారాయణ అన్నారు. స్థానిక సబ్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం వినియోగదారుల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. విద్యుత్ వినియోగంలో వచ్చే సమస్యలు, బిల్లులు, ఇతర సమస్యల్ని తక్షణం పరిష్కరించాలని ఆయన అన్నారు. వినియోగదారులు తమ సమస్యలు పరిష్కారం కాకపోతే విశాఖపట్టణంలోని పరిష్కార న్యాయస్థానానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యుత్ నియంత్రణ మండలి నియమావళి ప్రకారం నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలని అన్నారు. వినియోగదారులు తమ సమస్యల్ని రెండేళ్లలోపు సంస్థకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ఏడాదిలో సంస్థకు 359 ఫిర్యాదులు రాగా, ఇందులో 352 పరిష్కరించామని చెప్పారు. 2016 నుంచి ఇప్పటి వరకు 2,423 కేసులు పరిష్కరించినట్టు సత్యనారాయణ వివరించారు. తొలుత వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విద్యుత్ వినియోగం, సమస్యలు, పరిష్కారం వంటివాటిపై పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎస్.హరిబాబు, ఝాన్సీ, ఏపీఈపీడీసీఎల్ ఈఈ పీర్ అహ్మద్ ఖాన్, ఏడీఏ శ్రీనివాసరావు, ఏఈలు ప్రదీప్, ప్రసాదరాజు, పి.శ్రీనివాసరావు, ఎల్ఐ ఆంజనేయరాజు, విద్యుత్ శాఖసిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం నందమూరి గరువు గ్రామపంచాయతీ పరిధిలో సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉచిత వైద్యాన్ని పొందే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, తహసీల్దార్ ఎం.సుందర్రాజు, ఎంపీడీఓ జ్యోతి, సర్పంచ్ మేకల వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, చికిలే మంగ తాయారు, గూడూరి ఓంకార్, నూకల కనకారావు, గెద్దం భాస్కరరావు, నల్లమిల్లి వేణుక, మానుకొండ ప్రదీప్, పోలిశెట్టి దాసు, బోనం పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యంగా జీవించాలి

భీమవరం(ప్రకాశం చౌక్): ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యంపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి అన్నారు. పట్టణంలో శుక్రవారం 2 ,26 వార్డుల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఆయన సందర్శించారు. ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, నియోజకవర్గ ప్రజల కోసం సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు ప్రజల మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామ న నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.రాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్, జేసిఎస్ కన్వీనర్లు నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్, నాయకులు కందికట్ల ఎడ్వర్డ్, గుంటి ప్రభు, ఇంటి సత్యనారాయణ, గంటా సుందర్‌కుమార్, వేండ్ర విజయదుర్గ, జట్ల రాంబాబు, అల్లూరి నాగవల్లి, పోతుల జక్రి, కోణాల బన్ను, జయరాం, పతివాడ రాజేంద్ర, భలే యేసు బాబు, బొత్స ధర్మ, ముత్యాల అంజి, పాలవెల్లి మంగ పాల్గొన్నారు.



వీరవాసరం: నందమూరు గరువులో రోగులతో మాట్లాడుతున్న గ్రంధి శ్రీనివాస్



కాళ్ల : జువ్వలపాలెంలో ఆరోగ్య సురక్ష కిట్‌ను అందిస్తున్న పీవీఎల్, రామరాజు



భీమవరం (ప్రకాశం చౌక్): సురక్ష క్యాంపులో వైద్య సేవలను పరిశీలిస్తున్న నాయకులు



భీమవరం అర్బన్: వృద్ధుల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎంపీపీ పేరిచర్ల



ఉండి: కలిసిపూడిలో ఆరోగ్య పరీక్షల రిపోర్టులు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నరసింహపురంలో..

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు ఉచితంగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం నరసింహపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు మాట్లాడుతూ ఎంతోమంది ప్రజలు పని ఒత్తిడిలో నిమగ్నమై చిన్న పాటి ఆరోగ్య సమస్యలను వెంటనే వైద్యుల వద్ద చూపించుకోకుండా ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ ఇందుకూరి లక్ష్మీ ప్రసన్న, ఎంపీటీసీ సభ్యులు వేగేశ్న విశాలక్షి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

కాళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, టీటీడీ బోర్డు మాజీ మెంబర్ గోకరాజు రామరాజు అన్నారు. కాళ్ల మండలం జువ్వలపాలెంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వారు మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. సీఎం జగన్ చదువుకు, ఆరోగ్యానికి ప్రత్యేక స్థానం ఇచ్చారని వివరించారు. సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించగలిగే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని, ఆయన్ని మరోసారి ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మీసాల రమణ, ఉప సర్పంచ్ కటారి లక్ష్మీపతి రాజు, కోపల్లె సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు వేగేశ్న జయ రామ కృష్ణంరాజు, గోకరాజు వినోద్ రంగరాజు, ముదుండి సురేష్, ఎంపీటీసీ మీసాల శ్రీను, మండల కోఆప్షన్ సభ్యులు గుర్రం బెనహర్, బోధనపు కన్నయ్య, వైద్యులు సునీల్, పార్టీ నాయకులు కార్యకర్తలు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌కు అండగా ఉందాం

ఉండి: ప్రజా సంక్షేమం, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తోన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉండి ఆయన రుణం తీర్చుకుందామని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు అన్నారు. ఉండి మండలం కలిసిపూడిలో సర్పంచ్ కేశబోయిన జానకీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇంత గొప్పగా వైద్య శిబిరాలు ఊరూరా నిర్వహించిన ప్రభుత్వం ఏదీ లేదన్నారు. ఎంపీటీసీ దంగేటి రామలింగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్లు కానుబోయిన సత్యనారాయణ, మంగం రవికుమార్, బాతు రత్నకుమారి, ఏఎంసీ డైరెక్టర్ కానుబోయిన నాగమణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుభాషిణి పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులు వైఎస్సార్ పుణ్యమే

వీరవాసరం: రాష్ట్రంలో ఇన్ని సాగునీటి ప్రాజెక్టులు ఉన్నాయంటే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పుణ్యమేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొణితివాడలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. వైఎస్సార్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, సర్పంచ్ భీశెట్టి లక్ష్మి, ఉప సర్పంచ్ నాగరాజు శ్రీనివాసరాజు, ఎంపీటీసీ సభ్యులు పెంటకోటి సైదేశ్వర రావు, నాగరాజు పద్మకళ, కడలి ధర్మారావు, గూడూరు ఓంకార్, గొలగాని సత్యనారాయణ, మానుకొండ ప్రదీప్, గోపిరాజు, నూకల కనకారావు, సర్పంచ్‌లు చికెలే మంగతాయారు, సైదు శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీనివాస్, బోనం పరమేశ్వరరావు, గెద్దం భాస్కరరావు, నల్లమిల్లి వేణుక తదితరులు పాల్గొన్నారు.



కొణితివాడలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

భీమవరం (ప్రకాశంచౌక్): అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 10వ వార్డు ఓవర్ బ్రిడ్జి కింద అరుణ ఫైనాన్స్ నుండి బీసీ హాస్టల్స్ వరకు రూ 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అర్హులందరికీ పథకాలను అందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను కల్పిస్తున్నామని అన్నారు. వార్డుల శివారు ప్రాంతాల్లో కూడా రోడ్లు ,డ్రైనేజీ సౌకర్యాలను కలిపించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. గత నాలుగున్నర ఏళ్ల కాలంలో భీమవరం పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. రెండు సంవత్సరాల పాటు కరోనా ఇబ్బంది వల్ల అనేక అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడిందని, అయితే కరోనా అనంతరం అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి,ఏ ఎం సి చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, వైసీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, చెల్లబోయిన సూర్య ప్రకాష్, వేండ్ర విజయ దుర్గ, కోడే యుగంధర్, పేరిచర్ల సత్యనారాయణ రాజు, అల్లూరి రాజేష్, నాగవల్లి, ఏ ఎస్ రాజు, నందమూరి ఆంజనేయులు, నల్లా రాంబాబు, కందికట్ల ఎడ్వర్డ్, గంటా సుందర్ కుమార్, పాలపర్తి జొనా, బలే ఏసుబాబు, కోమటి రాంబాబు, నామన మహేష్, గూడూరి ఓంకార్, కొప్పర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమర యోధులను గుర్తించుకోవాలి

వీరవాసరం: స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలనే తలంపుతో భారత ప్రభుత్వం చేపట్టిన అమృత కలశ్ యాత్రను భీమవరం నియోజకవర్గంలో విజయవంతం చేశామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం నందమూరి గరువు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన అమృత్ కలశ్‌యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.సుందర్రాజు, ఎంపీడీఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



భీమవరం (ప్రకాశం చౌక్): రోడ్డు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ శ్రీనివాస్

విజయీభవ యాత్ర ప్రారంభం

సాక్షి, భీమవరం: ప్రాచీన కాలం నాటి ఆచారాలు సంప్రదాయాలు సమాజంలో జరుగుతూనే ఉండాలని, అప్పుడే మన భావితరాలకు మంచి సంస్కృతి సంప్రదాయాలపై ఆదరణ పెరుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా విజయీభావ శోభాయాత్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నివాసం వద్ద ఆయన ప్రారంభించారు. సమాజంలో అన్ని వర్గాల వారికి విజయం చేకూరాలని దసరా శోభాయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తండ్రి దివంగత గ్రంధి వెంకటేశ్వరరావు మూడు దశాబ్దాల క్రితం ఈ వేడుకలను ప్రారంభించారని, ఆయన స్ఫూర్తితో ప్రతి పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

ప్రజల ఆశీస్సులే సీఎం జగన్‌కు బలం

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

కాళ్ల: ప్రజల ఆశీస్సులే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి బలమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామంలో శుక్రవారం రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం 1వ సచివాలయం పరిధిలో నిర్వహించారు. ప్రతి ఇంటికీ పీవీఎల్ వెళ్లి ప్రజలకు అందుతోన్న పథకాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. ఏలూరుపాడు గ్రామాన్ని టీడీపీకి కంచుకోటలాగా చెప్పుకుంటారని, కాని ప్రజల ఆశీస్సులు సీఎం జగన్‌కే ఉన్నాయని వివరించారు. ఎమ్మెల్యే లేకపోయినప్పటికీ నియోజకవర్గ అభివృద్ధికి కృతనిశ్చయంతో పనిచేస్తున్నానని పీవీఎల్ చెప్పారు. ఏలూరుపాడులో సుమారు రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని గుర్తుచేశారు. నాడు నేడు పథకంలో పాఠశాలలు, సీసీ రహదారులు, డ్రెయిన్లు నిర్మించి అభివృద్ధి చేశామని వివరించారు. గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని గౌడ వీధిలో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపీటీసీ చిన్నాపరపు రాంబాబు, ఏఎంసీ చైర్మన్ షేక్ హుస్సేన్, ఉపాధ్యక్షుడు గంట ఆనందరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు, మంతెన రామకృష్ణరాజు, దాట్ల బాపిరాజు, గుండు నాగేశ్వరరావు, బండ్రెడ్డి ఆది, ఏఎంసీ డైరెక్టర్లు పడమట సుబ్బయ్య, నిమ్మల వెంకటరత్నం, పడమట సతీష్, దాట్ల రామభద్రిరాజు, కోనా రంజిత్, దివ్వెల నాగరాజు, పచ్చిగోళ్ల శ్రీనివాస్, పార్టీ ఉండి మండల కన్వీనర్ పెనుమత్స ఆంజనేయరాజు, సాగిరాజు హరి వర్మ, పెనుమత్స రంగరాజు, అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.



ఏలూరుపాడులో మహిళకు బ్రోచర్ అందిస్తున్న పీవీఎల్

ఎస్ఆర్‌కేఆర్‌లో ముగిసిన హ్యాకథాన్

సాక్షి, భీమవరం: స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల లో 24 గంటల పాటు జరిగిన హ్యాకథాన్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఎం.అలోక్య, ఎల్. సాయి నేహ, పి.జ్యోతింద్రలకు ప్రథమ బహుమతితో పాటు రూ.10వేలు నగదు బహుమతిని గెలుచుకున్నారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు తెలిపారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్, కోడింగ్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో హ్యాక్ ఓవర్ 2కె 23 పేరిట 24 గంటల హ్యాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం కళాశాల ఆడిటోరియంలో జరిగిన బహుమతులను అందించారు. సీఎస్సీ హెడ్ డాక్టర్ వి.చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు పాల్గొన్నారు.

చదువుల తల్లి.. సరస్వతీదేవి



ఆకివీడు : సరస్వతీ దేవి అలంకరణలో ఆకివీడు పెద్దింటి అమ్మవారు



ఉండి : జ్ఞాన సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిస్తున్న దుర్గమ్మవారు



భీమవరం (ప్రకాశం చౌక్): కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

ఆకివీడు : దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం మూలానక్షత్రంలో అమ్మవార్లు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక పెద్దింటి అమ్మవారు, వాసవీ మాత, రాజరాజేశ్వరి సహిత మార్కండేయేశ్వరస్వామి, మాదివాడలో విద్యార్థులు సరస్వతీదేవిని పూజించారు. మహిళలు కుంకుమార్చన, లలితా సహస్రపారాయణం నిర్వహించారు.

ఉండిలో..

ఉండి: దసరా ఉత్సవాల్లో భాగంగా ఉండి మండలంలోని దుర్గమ్మవారు జ్ఞాన సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. సరస్వతి పూజలు చేశారు.

ధనలక్ష్మిగా రాజరాజేశ్వరి దర్శనం

కాళ్ల: కాళ్ల మండలం దొడ్డనపూడి గ్రామంలోని రాజరాజేశ్వరి అమ్మవారు ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులు, కమిటీ సభ్యుల, సహకారంతో అమ్మవారిని రూ.40 లక్షల కరెన్సీ నోట్లతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాళ్లకూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గుండా సాయి, గురు స్వామి కొల్లి రాము, పిటకా శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, నరహరిశెట్టి శివ, సుబ్బారావు, కొల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

2 వేల మందితో కుంకుమ పూజ

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని నాచు వారి సెంటర్లో, వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం వద్ద దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా 2000 మంది మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు ఈమని పవన్ స్వామి పర్యవేక్షణలో కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి, వ్యాపారవేత్త కాగిత వెంకటరమణ, రుద్రాక్షల మోహన్రావు, చొంగల శ్రీనివాసరావు, గొల్ల కోటి సూర్యనారాయణ, కూనిరెడ్డి శ్రీనివాసరావు, రొంగల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం(ప్రకాశం చౌక్): దసరా మహోత్సవాలు భీమవరం పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆరో రోజైన శుక్రవారం అమ్మవార్లను సరస్వతీ దేవిగా అలంకరించారు. శ్రీమావుళ్లమ్మ వారి దేవస్థానంలో అమ్మవారిని సర్వస్వతీ దేవిగా అలకరించిన తీరు ఆకట్టుకుంది. పంచారామక్షేత్రంలో దేవినవ రాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆలయంలో కొలువైన శ్రీపార్వతి దేవి అమ్మవారిని ఆరో అన్నపూర్ణా దేవిగా గాజుల అలంకరించారు.

'దేశంలో నిరుద్యోగాన్ని పెంచుతున్నారు'

సాక్షి, భీమవరం: కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు మంచి రోజులు వస్తాయని ఊదరగొట్టి ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రైవేటు పరం చేసి నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మంతెన సీతారాం ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం భీమవరంలో నిర్వహించిన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వకుండా, విశాఖ ఉక్కు, రైల్వేజోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను గాలికి వదిలేసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు కవురు పెద్దిరాజు, జేఎస్‌వీ గోపాలన్ పాల్గొన్నారు.

మానవత విజయీ భవ కరపత్రం విడుదల



కరపత్రం విడుదల చేసిన డీఈఓ వెంకటరమణ

పాలకోడేరు: మానవత విజయీభవ కరపత్రాన్ని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో డీఈఓ ఆర్ వెంకట రమణ శుక్రవారం విడుదల చేశారు. మానవత జిల్లా అధ్యక్షుడు తాడేపల్లి మోహనరావు మాట్లాడుతూ మానవత రాష్ట్రవ్యాప్తంగా అనేకమైన సేవా కార్యక్రమాలు, ముఖ్యంగా విద్యార్థులకు నైతిక విలువల బోధనపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ-1 పీఎస్ నాగరాజు ఎంఈఓ-2 జి.సుధారాణి పాల్గొన్నారు.